క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం పట్టివేత

కట్టంగూర్ : అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను ఆదివారం కట్టంగూర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాహనాల తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని నల్లగొండ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అశోక్ లీల్యాండ్ గూడ్స్ వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా 35 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వాహన యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ డి రాజు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

రామగిరి(నల్లగొండ) : మూడు ఇసుక ట్రాక్టర్లను తిప్పర్తి పోలీసులు ఆదివారం సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. శాలిగౌరారం మండలం వంగమర్తి ఇసుక రీచ్ నుంచి అనుమతి లేకుండా నకిరేకల్ మీదుగా తిప్పర్తికి ఇసుక తరలిస్తున్న మూడు టాక్టర్లను తిప్పర్తి ప్రభుత్వ పాఠశాల, మర్రిగూడ రోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన కందుకూరి కిరణ్, శాలిగౌరారం మండలం పెరిక కొండారం గ్రామానికి చెందిన పల్సా శివకుమార్, నకిరేకల్ మార్గదర్శి కాలనీకి చెందిన కాశీంలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్‌ఐ తెలిపారు.

కాంగ్రెస్ యూత్ పట్టణ కమిటీ ఎన్నిక

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ పట్టణ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ యూత్ అధ్యక్షుడిగా పగిళ్ల ఆది, ఉపాధ్యక్షులుగా భీమగాని శివ, మొద్దు గణేష్, ప్రధాన కార్యదర్శిగా పున్న శివ, కోశాధికారిగా పగిళ్లగణేష్, కార్యదర్శులుగా కురుమతి నరసింహ, హఫీజ్, సురేష్ , కార్యవర్గ సభ్యులుగా భీమగాని సిద్దు, చేపూరి నరేష్, ఖమ్మం మహేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దండు యాదగిరిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, మండల యూత్ అధ్యక్షుడు పెద్దగాని నరేందర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు భీమగాని మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

17న ఎమ్మార్పీఎస్ సదస్సు

చండూరు(గట్టుప్పల్) : ఈ నెల 17న మర్రిగూడెంలో జరగనున్న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం, నియోజకవర్గ పర్యవేక్షకుడు పోలేని యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టుప్పల్ గ్రామ శాఖ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మొద్దు మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక మల్లేష్ మాదిగ, గ్రామ ఇన్‌చార్జ్‌గా ఖమ్మం చంద్రయ్య, కో ఆర్డినేటర్‌గా ఖమ్మం నరేష్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక మహేందర్ మాదిగ, విద్యాసాగర్ కోశాధికారిగా దుబ్బాక స్వామి, కార్యదర్శులుగా మొద్దు గణేష్, మహేష్, ప్రచార కార్యదర్శిగా ఖమ్మం మహేష్, సంయుక్త కార్యదర్శిగా మొద్దు నవీన్, సలహాదారులుగా దుబ్బాక రవి, కొమిరె శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం అందజేత



మర్రిగూడ : నగదు అందిస్తున్న స్నేహితులు

మునుగోడు : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లం సాయిలు అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి ఫోన్‌లో పరామర్శించి స్థానిక నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ, నక్క వెంకన్న, ఐతగోని సైదులు, పెద్దులు, లింగస్వామి, మహేష్, శ్రీను ఉన్నారు.

మర్రిగూడ : మండలంలో తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు సాల్వాచారి గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సాల్వాచారితోపాటు 2001–02 విద్యా సంవత్సరంలో యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించిన స్నేహితులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా సాల్వాచారి కుటుంబానికి రూ.81వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నారోజు రామాచారి, సిద్దపురం జంగయ్య, మల్‌రెడ్డి సందీప్‌రెడ్డి, నల్ల రమేష్, మహ్మద్ అబ్దుల్‌రజాక్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి కుమారుడికి..

శాలిగౌరారం : వరంగల్ జిల్లాలోని రాయపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న గుగులోత్ అశోక్ కుటుంబానికి జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సంయుక్త జేఏసీ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి అశోక్ ఆదివారం తెలిపారు. గుగులోత్ అశోక్ కుమారుడు(3) తలసేమియా వ్యాధితో రెండున్నర సంవత్సరాలుగా బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి వైద్యానికి సుమారు రూ.60 లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. విషయాన్ని తెలుసుకుని యూనియన్ తరఫున ఆర్థికసాయం అందించినట్లు అశోక్ వివరించారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



నల్లగొండ : నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్లు



నివాళులర్పిస్తున్న ఎస్పీ అపూర్వరావు



నివాళులర్పిస్తున్న ఎంపీ లింగయ్యయాదవ్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీధర్



నల్లగొండ : నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఉద్యోగులు



నల్లగొండ : పూలమాల వేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి నాయకులు



ఎన్జీ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



నీలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో పూలమాల వేస్తున్న చైర్మన్ సైదిరెడ్డి



కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాలయంలో..



చండూరు : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

నల్లగొండ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం నల్లగొండలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా. బొమ్మరబోయిన కేశవులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చగోని దేవేందర్ యాదవ్, కోల శివ, దోనాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జెడ్పీ కార్యాలయంలో..

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, కె. రాంబాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

కలెక్టరేట్‌లో..

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జయశంకర్ చిత్రపటానికి ఆదివారం అదనపు కలెక్టర్లు హేమంత్‌కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన డా.దామెర రాములు రచించిన 'నేను సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను' వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా దీర్ఘ కావ్యంఅనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి సంక్షేమ అధికారి ఖాజా నజీం అలీ అప్సర్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.విజయ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, డీఈ నరసింహారెడ్డి, కొండూరి సత్యనారాయణ, అభిమన్యు శ్రీనివాస్, ఖయ్యుంబేగ్, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, పున్న గణేష్, మారగోని గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు భాగస్వాములు కావాలి

నల్లగొండ రూరల్: తెలంగాణ రాష్ట్ర నవ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం యూనివర్సిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వీసీ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రొఫెసర్ జయశంకర్ ప్రజలకు తెలియజేస్తూ ఉద్యమానికి ఊపిరి పోశారని కొనియాడారు.

రాష్ట్రం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి

నల్లగొండ క్రైం : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి కొత్తపల్లి జయశంకర్ అని ఎస్పీ అపూర్వరావు అన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎస్బీ డీఎస్పీ సోమ్‌నారాయణ్ సింగ్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐలు పీఎన్‌డీ ప్రసాద్, సత్యనారాయణ, కొండల్ రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీను, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి వేడుకలను నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు యాదగిరిరెడ్డి, కడారి మల్లేష్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఢిల్లీలో జయశంకర్ జయంతి వేడుకలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండియన్ లైబ్రరీ ఫెస్టివల్‌లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్.. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని చిట్యాలలో ఆదివారం బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా జయశంకర్ చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్ నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు జిట్ట శేఖర్, జోగు శ్రీకాంత్, బాకి నాగరాజు, యాసీన్, బీఎస్పీ నాయకులు గ్యార మారయ్య, వర్కాల గాలిబ్, అవురెంటి ప్రశాంత్, మునుగోడు సత్తయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చలపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఏపీఓ రాంమోహన్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

కేతేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు జయశంకర్ చిత్రపటానికి సమ్మె శిబిరంలో కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య, జి.ఆశీర్వాదం, సైదులు,పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో..

చండూరు(గట్టుప్పల్) : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి నాయబ్ తహసీల్దార్ మహ్మద్ మదార్ హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, అటెండర్ ఫకీర్, సాయికుమార్, ప్రశాంత్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చండూరు : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పార్కు వద్ద జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, మొగుదాల వెంకన్న పాల్గొన్నారు.



కేతేపల్లి : నివాళులర్పిస్తున్న జీపీ కార్మికులు



గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో..



శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో..



చిట్యాల : పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏఆర్ ఎస్‌ఐగా రాము



నాంపల్లి : మండలంలోని రామ్‌దాస్‌తండాకు చెందిన మేగావత్ సంగా–లక్ష్మీ దంపతులకు రెండో సంతానం మేగావత్ రాము ఆదివారం వెలువడిన ఎస్ ఫలితాల్లో ఏఆర్ ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. రాము నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2015లో పదో తరగతి చదివాడు. అనంతరం పాలిటెక్నిక్ మాసబ్‌ట్యాంక్, బీటెక్ అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్ ఘట్‌కేసర్‌లో పూర్తి చేశాడు.

తాపీమేస్త్రి కొడుకు ఎస్‌ఐగా ఎంపిక



రమేష్

కట్టంగూర్ : తెలంగాణ ప్రభుత్వం పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం ప్రకటించిన ఎస్ఐ ఫలితాల్లో కట్టంగూర్‌కు చెందిన ఎనమల్ల రమేష్ టీఎస్ఎస్‌పీ ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. 5వ జోన్ యాదాద్రి విభాగంలో పరీక్ష రాసి బెటాలియన్ ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. ఎనమల్ల యాదయ్య–నాగమ్మ దంపతులకు ఇద్దరు కొడుకులు కాగా రమేష్ రెండో కుమారుడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రమేష్ 10వ తరగతి కట్టంగూర్ హైస్కూల్‌లో, ఇంటర్ నల్లగొండలోని ఓ ప్రైవేటు కాలేజీ, డిగ్రీ నాగార్జున కళాశాలలో, పీజీ జియాలజీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశాడు. తల్లిదండ్రులు 10 సంవత్సరాలు క్రితం పొట్టకూటి కోసం హైదరాబాదుకు వెళ్లారు. కూలీ పనులు చేస్తూ తన కొడుకును చదివించారు. పెద్ద కుమారుడు ఢిల్లీలో సీఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు.

నేడు క్యాండిల్ ప్రదర్శన

మర్రిగూడ : దేశంలో అనేక ప్రదేశాల్లో జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు నిరసనగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆదేశాల మేరకు సోమవారం మర్రిగూడ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రమావత్ శ్రీనునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిత్యావసర వస్తువులు అందజేత

చిట్యాల : పట్టణంలోని పదో వార్డుకు చెందిన మంచాల ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడికి సత్యసాయి సేవా సంస్థ సభ్యులు ఆదివారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనికశేఖర్, గ్రంథాలయ చైర్మన్ దాసరి నర్సింహ, సేవా సంస్థ ప్రతినిధులు మేడిశెట్టి అంజయ్య, చందా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి రూప్సీ, చందా నాగలక్ష్మీ, తేళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



నకిరేకల్ : రోడ్డు విస్తరణ పనులను పరిశీలిసున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : పట్టణంలో రూ.26 కోట్లతో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, దళిత బంధు కోఆర్డినేటర్ దైద పరమేషం, పెండెం సదానందం, రావిరాల మల్లయ్య ఉన్నారు.

రూ.50 వేల ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన రైతు ఎంపల్ల బుచ్చిరెడ్డి(55) తన వ్యవసాయ పొలం వద్ద శనివారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులకు రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ వైఎస్ ఎంపీపీ పాలెం మల్లేష్‌గౌడ్, సతీష్‌గౌడ్, కోయగూర నర్సింహ పాల్గొన్నారు.

నీలగిరి పట్టణ సమగ్రాభివృద్ధే ధ్యేయం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 5వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ దశలవారీగా అన్ని వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో రూ. 1000 కోట్లతో సీసీ రోడ్లు, రహదారులు, వరద కాల్వల నిర్మాణం, పట్టణ సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోనే నీలగిరి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మరో మూడు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పున్న గణేష్, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, కంచర్ల టవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి సైదులు, కోశాధికారి విజయ్, అల్లుబెల్లి ప్రభాకర్‌రెడ్డి, రాంసుందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపం

నల్లగొండ టౌన్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, సంతపురి నారాయణరావు, పగిళ్ల శ్రీనివాస్, కంచుకట్ల సుభాష్ ఆదివారం ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక కళా రంగానికి తీరని లోటన్నారు. అదేవిధంగా ప్రజా గాయకుడు గద్దర్ మృతికి ప్రజాస్వామ్య ఫోరం జిల్లా కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి సంతాపం తెలియజేశారు.

నకిరేకల్ : గద్దర్ మృతికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రముఖ కవి సాహితీ వేదిక కార్యదర్శి పల్సా వెంకటేశ్వర్లు ఆదివారం వేరువేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు. ప్రజా పోరాటల్లో ఒక శకం ముగిసిందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మునుగోడు : మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ముందుగా ఆనాటి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండురంగాచారి, గిరిధర్‌రావు, చంద్రారెడ్డి, సత్తయ్య, చంద్రమౌళి, వెంకటయ్య, పూర్వ విద్యార్థులు రవీందర్‌రెడ్డి, మాస జగన్, మల్లేష్, సుధాకర్‌రెడ్డి, బొజ్జ శ్రీను, గండూర్ ప్రకాశ్, కవిత, హేమలత, లింగయ్య, నాగమణి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి



నకిరేకల్ : మగ్గం కార్మికులతో మాట్లాడుతున్న దైద రవీందర్

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ కోరారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గు ర్తింపు లభిస్తుందన్నారు. కందాటి రమేష్‌రెడ్డి, చె రుకు సైదులు, గార్లపాటి రవీందర్ రెడ్డి, మందుగు ల రామారావు, శ్రీనాథ్, శంకరయ్య, నాగరాజు, శ్రీ ను, యాదగిరి, నరేష్, సాయి కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటికీ పాదయాత్ర

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 7వ వార్డులో ఆదివారం టీపీసీసీ నేత దైద రవీందర్ గడపగడపకు పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ హామీలు–ప్రగతికి సోపానాలు అనే కరపత్రాన్ని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, చిట్టిప్రోలు యాదగిరి, భాను, వంటిపాక నాగయ్య, గోపి, యూసఫ్, అబ్దుల్‌మాజీద్, చనగాని రాజశేఖర్, దైద సురేష్, సతీష్, నక్షత్, చనగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్యుడిని మరిచిన అధికారులు

శాలిగౌరారం : తెలంగాణ మలిదశ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని మండల అధికారులు మరిచారు. మండల పరిషత్ కార్యాలయంతోపాటూ ఇతర ప్రధాన కార్యాలయాల్లో జయశంకర్ జయంతిని అధికారులు నిర్వహించకపోవడం గమనార్హం. జయశంకర్ జయంతి వేడుకలను అధికారులు నిర్వహించకపోవడం పట్ల ఎంపీపీ గంట లక్ష్మమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

స్నేహితుడికి చేయూత



ఆర్థికసాయం చేస్తున్న సంజయ్‌దాస్‌గౌడ్

చిట్యాల : పట్టణానికి చెందిన కర్రె లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కూసూరు సంజయ్‌దాస్‌గౌడ్ రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. స్నేహితులు సూరేపల్లి సూర్యనారాయణ. పిట్ట దుర్గయ్య పాల్గొన్నారు.

ఇండియన్ లైబ్రరీ ఫెస్టివల్‌లో లైబ్రేరియన్ దుర్గా ప్రసాద్

రామగిరి(నల్లగొండ) : ఢిల్లీలో జరుగుతున్న ఇండియన్ లైబ్రరీ ఫెస్టివల్‌కు ఎన్జీ కళాశాల లైబ్రేరియన్ ఏ.దుర్గా ప్రసాద్ హాజరయ్యారు. ఈ నెల 5, 6 తేదీల్లో ఢిల్లీలో వేడుకలు నిర్వహించారు. ఆదివారం ముగింపు వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనతో పాటు హైదరాబాద్ సిటీ కాలేజీ లైబ్రేరియన్ రవికుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగొండ రూరల్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీజీసీజీటీఏ(తెలంగాణ గవర్నమెంట్ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోషియేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన సంఘం నాయకులను సన్మానించారు. మారం గోనారెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు మునీర్, బెల్లి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, నిర్వాహక కార్యదర్శి రాజారాం, మహిళా కార్యదర్శి పావని, వాణి, రామరాజు, భాస్కర్‌రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలి

నల్లగొండ టూటౌన్ : వనపర్తిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు విజయం సాధించాలని ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణ సమీపంలోని చర్లపల్లి విపస్య స్కూల్‌లో ఇంటర్ డిస్ట్రిక్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 19 వరకు వనపర్తి జిల్లాలో జరుగనున్న ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, కె. దాస్, మాణిక్యం, మట్టయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

నకిరేకల్ : మండలంలోని తాటికల్ శివారులో గల లయన్స్ వృద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టారు. క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టట్ ప్రెసిండెంట్ కందాల పాపిరెడ్డి, జోన్ చైర్మన్లు బొల్లం కృష్ణమూర్తి, రావిరాల అశోక్, ఎస్.రాంమోహన్‌రావు, ప్రతినిధులు దైద రవీందర్, అండెం వెంకటేశ్వర్లు, వరకాంతం నారాయణరెడ్డి, బాణాల రాంరెడ్డి, తక్కళ్లపల్లి ప్రభాకర్, సూర్యకుమార్, ప్రకాష్‌రావు, అంతయ్య సోమ యాదగిరి, పోతుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



తాటికల్ వృద్ధాశ్రమంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

అనాథాశ్రమానికి దుస్తులు అందజేత

నకిరేకల్ : నకిరేకల్‌కు చెందిన ఇద్దరు మిత్రులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్ ఉద్యోగాలు చేస్తు తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారు 35 రోజులుగా పాత దుస్తులు సేకరణ సెంటర్ ఏర్పాటు చేశారు. సేకరించిన 2200 జతల దుస్తులను ఆదివారం చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అందజేశారు.